# వైసీపీ పాలనపై విరుచుకుపడ్డ అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి

## హౌసింగ్ బోర్డ్‌లో మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అనంతపురం అక్టోబర్ 08 మనం ప్రతినిధి :** నాడు..నేడు అంటే ఇదేనా అంటూ వైసిపి నేతలపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ధ్వజ మెత్తారు. మంగళవారం ఆయన స్థానిక టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులతో కలిసి హౌసింగ్ బోర్డు కాలనిలో పర్యటించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.హమాలీ కాలనీలో మిగతా 2లో

మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
బుధవారం - 9 - అక్టోబర్ - 2024 : పేజీలు 8

# బాబూ...సంపద సృష్టి ఇదేనా?

- ఎక్కడికక్కడ ఇసుక దోపిడీ చేస్తున్న ప్రజాప్రతినిధులు
- కలెక్టర్, ఎస్పీలకు అక్రమ రవాణా కన్పించడం లేదా?
- నాలుగు నెలలుగా భవన నిర్మాణ రంగం నిర్వీర్యం
- ఇసుక దోపిడీలో అధికార యంత్రాంగం భాగస్వామ్యం
- జిల్లా అంతటికీ ఒక స్టాక్ పాయింట్ పెట్టడం ఏంటి?
- మద్యం పాలసీతోనూ టీడీపీ నేతలకే లబ్ధి
- దరఖాస్తుదారులను బెదిరిస్తున్న పరిస్థితి
- ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నా పట్టించుకోరా?
- చంద్రబాబు, లోకేష్‌కు ఏమైనా వాటాలు అందుతున్నాయా?
- ఎవర్నీ కంట్రోల్ చేయలేని పరిస్థితిలో సీఎం చంద్రబాబు
- ప్రతి గ్రామంలో బెల్టు షాపుల ఏర్పాటుకు రంగం సిద్ధం
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఫైర్




**అనంతపురం, అక్టోబర్ 10 మనంన్యూస్ :** రాష్ట్రంలో సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు.. ఉన్న సంపదను టీడీపీ నేతలకు కట్టబెడుతున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. ఇసుక దోపిడీ జరుగుతున్నా, మద్యం పాలసీలో ప్రభుత్వానికి ఆదాయం గండిపడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం చంద్రబాబు, లోకేష్‌కు ఇందులో మిగతా 2లో

# ఈనెల 14 నుంచి 20 వరకు పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు

**అనంతపురం అక్టోబర్ 08 మనం ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అనంతపురం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కు వివరించారు.మంగళవారం విజయవాడ నుండి జిల్లా కలెక్టర్లు, ఉపాధి హామీ సమన్వయ శాఖల అధికారులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అక్టోబర్ 14 నుంచి 20 వరకు చేపట్టే పల్లె పండుగ మిగతా 2లో






- ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజలు, శంకుస్థాపనలు
- రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనులు..
- ఈ పనుల్లో అనంత జిల్లా అగ్రస్థానంలో కొనసాగుతోంది
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

# ఎఫ్ ఎస్ఎస్ ఎఐతో ఏపీ రూ.88 కోట్ల ఎంఓయూ

- రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు
- 22 జిల్లాల్లో మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబుల ఏర్పాటు
- తిరుమల, కర్నూలులో రూ.40 కోట్లతో సమగ్ర ఆహార పరీక్షల ప్రయోగశాలలు
- ఏపీలో ఆహార భద్రతా ప్రమాణాల చట్టం అమలుకు పటిష్టమైన చర్యలు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్





మిగతా 2లో

రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల్ని మరింత పెంపొందించడానికి భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.88.41 కోట్లతో మంగళవారం న్యూఢిల్లీలో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ సమక్షంలోఎఫ్ఎస్ఎస్ఎఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.కమలవర్ధన రావు, ఏపీ ఫుడ్ సేఫ్టీ కమీషనర్ సి.హరికిరణ్, ఎఫ్ఎస్ఎస్ఎఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇనోషి శర్మలు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో రాష్ట్రంలో ఆహార భద్రత ప్రమాణాల్ని బలోపేతం చేసేందుకు ఎఫ్ఎస్ఎస్ఎఐ ముందుకొచ్చింది. ఇందుకోసం పూర్తి సహకారాన్ని అందిస్తామని ఎఫ్ఎస్ఎస్ఎఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.కమలవర్ధనరావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**అనంతపురం అక్టోబర్ 08 మనంన్యూస్ ప్రతినిధి :** ప్రధానంగా ఏపీలో ఆహార పరీక్షల ప్రయోగశాలలు ఏర్పాటు చేసేందుకు ఎఫ్ఎస్ఎస్ఎఐ సుముఖత వ్యక్తం చేసింది. రూ. 20 కోట్లతో తిరుమలలోనూ, మరో రూ.20 కోట్లతో కర్నూలులోనూ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ ల్యాబ్‌లను నెలకొల్పేందుకు ఒప్పందం కుదిరింది. అలాగే ఏలూరు, ఒంగోలులలో ప్రాథమిక ఆహార పరీక్షల ప్రయోగశాలల్ని ఒక్కొక్కటి రూ. 7.5 కోట్లతో మొత్తం రూ.13 కోట్లతో నెలకొల్పనున్నారు. రాష్ట్రంలో ఆహార శాంపిళ్ల సేకరణ, విశ్లేషణ కోసం రూ.12 కోట్లు, ఆహార భద్రతా ప్రమాణాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మరో రూ.11 కోట్లు కేటాయించేందుకుఒప్పందం కుదిరింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 4 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబరె టరీలతో పాటు అదనంగామరో22 ల్యాబరెటరీలను టర్న్ కీ విధానంలో వినియోగించేందుకు రూ.15 కోట్లు కేటాయించేందుకు సూత్రప్రాయంగా అంగీకారం కుదిరింది.**కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తాం : మంత్రి సత్యకుమార్**

# మదనపల్లిలో ధర్మవరం సి.ఐ తల్లి దారుణ హత్య





**అనంతపురం అక్టోబర్ 08 మనంన్యూస్ ప్రతినిధి :** ధర్మవరం పట్టణ సీఐ నాగేంద్ర ప్రసాద్ తల్లి స్వర్ణకుమారి రాయచోటి జిల్లా మదనపల్లెలో మంగళవారం దారుణ హత్యకు గురయ్యారు. మదనపల్లి జగన్ కాలనీకి చెందిన స్వర్ణకుమారి ఇటీవల కనిపించక పోవడంతో తొలుత అక్కడి పోలీస్ స్టేషన్‌లో అదృశ్యం కేసునమోదు అయ్యింది. చివరకు ఆమె కిడ్నాప్‌కు గురై హత్య గావించబడినట్లు పోలీసులునిర్ధారించారు. ఆమెను హత్య చేసింది అదేకాలనీలోఉండే మిగతా 2లో



# మనం చదివిన పాఠశాలలు,కళాశాలలకు చేయూతనిద్దాం

**అనంతపురం, అక్టోబర్ 08 మనంన్యూస్ ప్రతినిధి :** మనం చదివిన పాఠశాలలు, కళాశాలలకు చేయూతనిద్దామని, ఇందుకు తమ వంతుకృషిచేసి భావితరాలకు ఆదర్శంగా నిలుద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ హితవు పలికారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యాశాఖ, సంబంధిత శాఖలతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల్లో చదివి మంచి స్థాయిలో ఉన్న పూర్వపు విద్యార్థులతో ఒక వాట్సాప్ గ్రూపును తయారు చేసి వారు చదివిన పాఠశాలలో అవసరమైన సదుపాయాలకు సంబంధించి జాబితాను తయారుచేసి ఉంచాలన్నారు. తద్వారా ఆ స్కూలు, కళాశాల అభివృద్ధికి మిగతా 2లో



## వైసీపీ పాలనపై విరుచుకుపడ్డ అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి

శిథిలావస్థలోఉన్నప్రభుత్వపాఠశాలశిథిలావస్థలోఉందన్నారు.గత వైసిపి పాలనలో నాడు-నేడు ప్రవేశపెట్టారన్నారు.ఈ పాఠశాల విషయం మంత్రి నారా లోకేష్‌దృష్టికి తీసుకెళ్లి.. నూతన భవనాలు నిర్మిస్తామన్నారు.వివిధ రకాల పింఛన్లు,కాలనీల్లోడ్రైనేజీసమస్యలనుప్రజలుఎమ్మెల్యేదృష్టికి తీసుకువెళ్లారు. డ్రైనేజీ, తాగునీటి, సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు.

## మదనపల్లిలో ధర్మవరం సి.ఐ తల్లి దారుణ హత్య

బ్రోతల్ హౌస్ నిర్వాహకులు వెంకటేశ్,నీరుగట్టువారిపల్లి సాయిరాం వీధికి చెందిన అనిల్ కలిసి ఆమెను హత్య చేసినట్లు పోలీసులు ధ్రువీకరించారు. నీరుగట్టు వారి పల్లెకి సమీపంలోని ఆర్.ఆర్. కళ్యాణ మండపానికి సమీపంలోని స్మశానంలో ఆమె శవాన్ని పాతి పెట్టినట్లు పోలీసులు నిర్ధారించారు.స్వర్ణ కుమారి హత్య కేసులో అనిల్ పాత్రే కీలకమని పోలీసులు పేర్కొన్నారు. మదనపల్లె జగన్ కాలనీలో ఉండే స్వర్ణకుమారిని అదే కాలనీలో ఉండే వెంకటేశ్ నమ్మించి నీరుగట్టుపల్లిలోని సాయిరాంవీధికి చెందిన అనిల్ ఇంటికి గతనెల28నతీసుకొచ్చాడన్నారు.అక్కడమంత్రాలు,తాయత్తుల పేరుతో స్వర్ణకుమారిని అనిల్ పథకం ప్రకారం వెంకటేశ్‌తో కలసి హతమార్చారన్నారు.. అనంతరంశవాన్నిమూటగట్టుకునిగుంతతవ్వి అందులో పాతిపెట్టారన్నారు. నిందితులు స్వర్ణ కుమారిని పూడ్చిన ప్రదేశంలో గతంలో చనిపోయి పూడ్చిన ఒక శవాన్ని బయటకు తీశారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎఫ్ ఎస్ఎస్ ఎఐతో ఏపీ రూ.88 కోట్ల ఎంఓయూ

ఆంధ్రప్రదేశ్‌లో ఆహార భద్రతా ప్రమాణాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తామని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. అవసరమైన మానవ వనరుల్ని, మౌలిక సదుపాయాల్ని కల్పిస్తామని, తాజాగా కుదుర్చుకున్న ఒప్పందం ఇందుకు దోహదం చేస్తుందన్నారు. ఫుడ్ సేఫ్టీ ఇండెక్స్ లో దేశంలోనే ఏపీ సముచిత స్థానం పొందేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార భద్రతా అధికారులతో తరచూ సమీక్షలు నిర్వహించి భవిష్యత్తు ప్రణాళికల్ని సిద్ధం చేస్తామన్నారు. జిల్లాకొక ఆహార పరీక్ష ప్రయోగశాల కావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరగా అందుకు రూ.15 కోట్లు కేటాయిస్తామని ఎఫ్ఎస్ఎస్ ఎఐ సిఇఓ కమలవర్ధనరావు అంగీకరించారు.రూ.140 కోట్లతో రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల్ని మెరుగుపర్చడం ద్వారా గణనీయమైన అభివృద్ధిని సాధించామని ఫుడ్ సేఫ్టీ కమీషనర్ సి.హరికిరణ్ పేర్కొన్నారు. అతి త్వరలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల నియామక ప్రక్రియను ప్రారంభించి పూర్తి స్థాయిలో సిబ్బందిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

# బాబూ...సంపద సృష్టి ఇదేనా?

వాటాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ "ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతోంది. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చారు. సూపర్ సిక్స్‌తో పాటు ఉచితంగా ఇసుక అందిస్తామని చెప్పారు. నాణ్యమైన మద్యాన్ని తక్కువ ధరకు అందిస్తామన్నారు. సంపద సృష్టించి పథకాలు అమలు చేస్తామని ఊదరగొట్టారు. కానీ ఈ రోజు ఏం జరుగుతోందో ప్రజలు ఆలోచించాలి. భవన నిర్మాణ రంగంపై రాష్ట్రంలో 60 లక్షల మంది ఆధారపడ్డారు. కూటమి ప్రభుత్వ నిర్వాకం వల్ల నాలుగు నెలల్లో నిర్మాణ రంగం కుదేలైంది. ఈ ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్రంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉండేది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తొలి రోజు నుంచే ఇసుకను దోపిడీ చేశారు. రాష్ట్రంలో సంపద సృష్టించడం దేవుడెరుగు.. ఉన్న సంపదను అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నారు. వారికి మాత్రమే సంపద సృష్టించారు. జిల్లాలో ఇసుకను ఇతర జిల్లాలు, పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నా నియంత్రించలేని పరిస్థితి ఉంది. నిత్యం ప్రజాప్రతినిధుల కన్నుసన్నల్లోనే ఇసుక తరలిపోతోంది. చంద్రబాబు గానీ, రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్న లోకేష్‌కు గానీ ఇసుక దోపిడీ కనిపించడం లేదా? ప్రముఖ పత్రికల్లోనూ పతాక శీర్షికల్లో ఇసుక దోపిడీపై కథనాలు వస్తున్నాయి. అనంతపురం జిల్లాలో నదీపరివాహక ప్రాంతాల్లోని ఇసుకనంతా తోడేస్తున్నారు. పెద్ద ఎత్తున టిప్పర్లతో ఇతర జిల్లాలు, పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఉచిత ఇసుక అభాసుపాలైందని సీఎం చంద్రబాబు సీరియస్ అయినట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మీకు తెలియకుండానే ఇసుక తరలిపో తోందా? పెన్నా, చిత్రావతి, వేదవతి హగరి, కుషావతి, పాపాగ్ని నదీపరివాహ ప్రాంతాల్లో ఇసుక దోపిడీ జరుగుతోంది. ప్రతి గ్రామం వద్ద జేసీబీలు, ఇటాచీలు పెట్టుకుని నిత్యం వందలసంఖ్యలోతరలిస్తుంటే అధికార యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తోంది. స్టేట్‌మెంట్లకు మాత్రమే నేనూ, మీరే పరిమితం కావాలని కలెక్టర్, ఎస్పీలకు సీఎం చంద్రబాబు చెప్పారా? మీకు చేతకాకుంటే నా వద్దకు వస్తే.. ఎక్కడి నుంచి ఇసుక తరలిపోతోందో చెబుతా..! రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి,గుంతకల్లు,రాప్తాడు,ధర్మవరం,పుట్టపర్తి, హిందూపురం నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోనే దోపిడీ జరుగుతోంది. గతంలో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఇసుక ద్వారా ఆదాయం వచ్చేది. కానీ నేడు ఆ పరిస్థితి కూడా లేదు. ఉచిత ఇసుక ఇస్తామని చెప్పారు. గతంలో రూ.15 వేలకు దొరికే ఇసుక ఈ రోజు రూ.22 వేలకు వస్తున్న పరిస్థితి. ఎప్పుడైనా పత్రికల్లో కథనాలు వస్తే ఎద్దుల బండ్లను మాత్రమే పట్టుకుని స్టేషన్లలో పెడుతున్నారు. టిప్పర్లు కనిపించడం లేదా? ఇసుక దోపిడీ వ్యవహారంలో పోలీసులు, రెవన్యూ అధికారులు భాగస్వామ్యం అయ్యారు. స్టేషన్‌కు ఇంత అని వ్యాపారం చేస్తున్నారు. జిల్లాలో ఇంతలా జరుగుతున్న ఇసుక దోపిడీ గురించి సీఎం చంద్రబాబుకు తెలియదా? చివరకు ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు కూడా బెదిరించే పరిస్థితికి వచ్చారు. మేం గెలవకపోతే మీరు ముఖ్యమంత్రి అయ్యేవారా? అని చెప్పే పరిస్థితి వచ్చింది. టీడీపీ ప్రజాప్రతినిధులు ఇసుక దోపిడీ చేస్తూ ఛాలెంజ్‌లు విసురుతున్నా కిమ్మకున్నారు. దీనికి కారణం ఏంటి? మీకు చేతకావడం లేదా? ఎమ్మెల్యేలు మీ కంట్రోల్‌లో లేరా? మీకూ వాళ్లకు ఏమైనా అగ్రిమెంట్ ఉందా? ప్రతి టిప్పర్ నుంచి పర్సంటేజీ ఏమైనా తండ్రీకొడుకులకు వస్తోందా? అనిఅడుగుతున్నా. జిల్లా సరిహద్దులోని కడప జిల్లా ఏటూరు నుంచి అనంతపురం జిల్లా కేంద్రానికి నిత్యం టిప్పర్లలో ఇసుక వస్తోంది. సుమారు రూ.24 వేల నుంచి రూ.27 వేల వరకు విక్రయిస్తున్నారు. జిల్లాలో ప్రజాప్రతినిధులను నియంత్రించలేని పరిస్థితి నెలకొంది. **మద్యం పాలసీలో ఏం జరుగుతోందో తెలుసా?** మద్యం పాలసీలో ఏం జరుగుతోందో అర్థం కాని పరిస్థితి ఉంది. ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని ఓటు వేసిన మేథావులను సైతం ఆశ్చర్యపరిచేలా ప్రతి ఎమ్మెల్యే బెదిరింపులకు దిగుతున్నారు. దరఖాస్తు చేసుకుంటే వ్యాపారాలు చేసుకోలేరని అంటున్నారు. ఏకంగా సీఐలు, డీఎస్పీలే ఫోన్లు చేస్తున్నారు. మద్యం షాపులకు డీడీలు కట్టి వేసుకుంటే మంచిది కాదని, స్టేషన్లకు రావాలని పిలుపులు వస్తున్నాయి. 2019 కన్నా ముందు కర్ణాటక, తెలంగాణ నుంచి కూడా వచ్చి మద్యం షాపులకు దరఖాస్తు చేసుకున్న పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది డీడీలు కడతారనుకుంటే ఇప్పటి వరకు 50 వేల మంది కూడా వేయలేదు. అందరూ కలిసి సిండికేట్‌గా మారారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని ఎస్పీ, కలెక్టర్లు ప్రభుత్వానికి చెప్పడం లేదా? రాష్ట్రాన్ని దోపిడీచేయాలనిఅనుకుంటున్నారా? ఇదేనా చంద్రబాబు అనుభవం? ఇదెక్కడి సంస్కృతి. ఎవర్నీ కంట్రోల్ చేయలేరా? కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచిఇతరులు వ్యాపారాలు, కాంట్రాక్టర్లు కూడా చేసుకోలేని పరిస్థితి. పరిస్థితి ఇలాగే ఉంటే వైసీపీనే ప్రజల పక్షాన నిలబడాల్సి వస్తుంది. ఎస్పీ, కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు మద్యం, ఇసుక విషయంలో నిష్పక్షపాతంగా ఉండండి. కేవలం ప్రకటనలకు పరిమితం కావద్దు. సిండికేట్ వల్ల ప్రభుత్వ ఆదాయానికిగండిపడడమే కాకుండా కొంత మంది ప్రజాప్రతినిధుల చేతుల్లోకి అక్రమ సంపాదనచేరుతోంది.ఇసుకకు సంబంధించి జిల్లా అంతా ఒక స్టాక్ పాయింట్ పెట్టడం ఏంటి? వాస్తవానికి ఇసుక కొరతను ప్రజాప్రతినిధులే సృష్టిస్తూ ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలించేస్తున్నారు. గతంలో ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని కొందరు ఎన్జీటీకి వెళ్లారు. ఇప్పుడు అదే ప్రాంతంలో ఇసుక దోపిడీ జరుగుతోంది. జిల్లాలో ప్రజాప్రతినిధులు ఎంతగా బరితెగుస్తున్నారంటే.. చివరకు మద్యం షాపుల వద్ద అమ్ముకునే తినుబండారాల విషయంలో కూడా గుత్తాధిపత్యం ఇస్తామంటున్న పరిస్థితి. ఇంతకంటే సిగ్గుచేటు మరొకటి ఉందా? బెల్టు షాపుల ఏర్పాటుకూ రంగం సిద్ధమవుతోంది.

## మనం చదివిన పాఠశాలలు,కళాశాలలకు చేయూతనిద్దాం

మొదటిపేజీ తరువాయి...

తోడ్పడే విధంగా చూడాలన్నారు. ఈ జిల్లాలో చదివిన జిల్లా అధికారులు, మండల అధికారులు, కేజీబీవీ, ఒకేషనల్ ఎడ్యుకేషన్, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్, సోషల్ వెల్ఫేర్, గురుకుల, ఐటిఐ,పాలిటెక్నిక్ ల నుంచి ఒక్కొక్క వాట్సాప్ గ్రూప్ ను 7 రోజులలో తయారు చేయాలన్నారు.అలాగే డబ్బు సహాయం కాకుండా వస్తు రూపంగా వారి నుండి సేకరించే విధంగా చూడాలన్నారు.దీనికి సంబంధించి స్కూళు,,కళాశాలల్లో కావాల్సిన బుక్కులు,పెన్, పెన్సిల్స్, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రణాళికలను 7 రోజుల లోగా తయారు చేసుకోవాలన్నారు. ఎనిమిదవ రోజు నుండి ఈ ప్రభుత్వ సెక్టార్ లో చదివి మంచి స్థితిలో ఉన్న ఆర్థిక, సాంఘిక, సేవాభావం గల వారిని ఈ వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలకు సహాయం కోరే విధంగా చూడాలన్నారు. అలాగే వారు సహాయం చేసిన వస్తువులకు రసీదులు ఇవ్వాలన్నారు. వారి నుండి ఆ వస్తువు ఎవరికి వెళ్లినది రిజిస్టర్లను నిర్వహించే విధంగా చూడాలన్నారు. పెద్ద వస్తువుల యితే దానిపై ఎవరు బహుకరించిన వారి పేరును నమోదు చేసే విధంగా చూడాలన్నారు.ఇది వ్యక్తిగతంగా, స్వచ్ఛందంగా వచ్చే విధంగా చూడాలన్నారు. అలాగే సహాయం చేయువారు చదివిన స్కూలు, కళాశాలనే కాకుండా ఇతర ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలకు సహాయ సహకారాలు అందించవచ్చు న్నారు. అలాగే ప్రస్తుతం జిల్లా అధికా రులుగా పనిచేస్తున్న వారు ఈ జిల్లాలో తాము చదివినస్కూల్, కళాశాలకు ఉపయోగపడు తమ వస్తువులు లేదా ఇతరత్ర సహాయం చేయాలన్నారు. ఇటువంటి పనులకు అధికారులే శ్రీ కారం చుట్టాలన్నారు. దీనికి సంబంధించి ఇలాంటి ఇబ్బందులు ఉన్న తనకు తెలియ జేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే జిల్లా లో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ రెసిడెన్షియల్ పాఠశాలలు,బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఇలా ప్రతి ఎడ్యుకేషన్ సెక్టార్ లోను జరిగే విధంగా నెలవారి ప్రణాళికలు తయారు చేయాలన్నారు.ఇవి జిల్లాలో పెద్ద ఎత్తున జరిగేవిధంగా చూడాలని ఎంప్లాయిమెంట్, స్కిల్‌డెవలప్మెంట్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏవో కృష్ణయ్య, సర్వ శిక్ష అభియాన్ ఏడీ నాగరాజు, ఏఎంఓ చంద్రశేఖర్, డివిఈఓ వెంకటరమణ నాయక్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, సాంఘిక సంక్షేమ గురుకుల డిసిఓ ఉదయశ్రీ,, కేజీబీవీ, ఐటిఐ, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 14 నుంచి 20 వరకు పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు

పంచాయితీ వారోత్సవాలను విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపడుతున్న పనులకు వంద శాతం మంజూరు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మౌలిక సదుపాయాల కల్పనకు మరింత డిమాండ్ ఉందన్నారు. ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. అలాగే భవిష్యత్తులో మరింత మెటీరియల్ కాంపోనెంట్ పెరిగేలా చర్యలు చేపడతామన్నారు. మూడు నెలల్లో వాటిని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇసుక విషయానికొస్తే కలెక్టర్ కోటాకు సంబంధించి ఐదు నుంచి పది శాతంలో వాటిని వాడుకుంటామన్నారు. సిమెంటుకు సంబంధించి 100 బస్తాల కన్నా ఎక్కువ ఉంటే సంబంధిత పోర్టల్ లోకి వెళ్లి మేనేజ్ చేయాల్సి ఉంటుందన్నారు.ఇదే అంశాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపినట్టుగా తాము కూడా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో సిమెంట్ రేటు బస్తాకు 270 రూపాయలు ఉందని దీన్ని తమ పరిధిలోనే పరిష్కరించుకొని ఏదైనా సమస్యలు వస్తే వాటిని తాము అధిగమిస్తామన్నారు.స్వచ్ఛతమే జన్ భాగీధారీ అంశంలో అనంతపురం జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు దక్కిందని ఉపముఖ్యమంత్రికి కలెక్టర్ తెలియజేశారు. కరువు పీడత జిల్లా కాబట్టి తమ జిల్లాలో మొక్కలు నాటడం ఇదివరకే ప్రారంభించామన్నారు. రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్లో రాష్ట్రంలోనే 174 పనులు చేపట్టి జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ అంశంపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆసక్తి చూపిస్తూ, అవి ఎలా చేపట్టారో తెలుపమని కోరగా, గత 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, ప్రస్తుతం తీసుకుంటున్న వందరోజుల కార్యాచరణ ప్రణాళికల్లో కూడా వీటిని ప్రాధాన్యత అంశంగా పెట్టుకున్నామన్నారు. వర్షాకాలం ప్రారంభమైంది కనుక ఈ సీజన్ నుండే మొక్కలు నాటే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. వీటిని గత నాలుగున్నర నెలలునుండి ప్రారంబించా మన్నారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం భవనాలపై రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్‌కి వెళ్తున్నామన్నారు.ఇందులో 206 లక్ష్యానికి గాను 144 పనులను ఇదివరకే పూర్తిచేశామన్నారు. ఆ చర్యలను ఉప ముఖ్యమంత్రి ప్రశంసిస్తూ వాటి గురించి తమకు తెలియజేస్తే వాటిని అందరూ పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు కరువు పీడిత జిల్లా కాబట్టి జిల్లాకు అదనపు ప్రాజెక్టు డైరెక్టర్లను నియమిస్తే ఈ పనులను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అక్టోబర్ 14 నుంచి 20వ తేదీ వరకు స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజలు, శంకుస్థాపనల ద్వారా పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13325 పంచాయితీల్లో ఒకే రోజున గ్రామసభలు నిర్వహించి తీర్మానం చేసిన పనులకు కలెక్టర్లే పరిపాలన ఆమోదపు ఉత్తర్వులు ఇచ్చారన్నారు.ఇందులో ఇప్పటివరకు 26715 పనులకు రూ.2,239 కోట్ల రూపాయల మేర ఆమోదపు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఇంకను రూ 470 కోట్ల విలువైన పనులకు ఆమోదపు ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉందన్నారు. అలాగే రూ.1670 కోట్లకు సాంకేతిక ఆమోదాలు కూడా జారీ చేయడం జరిగిందన్నారు. ఆయా పనులను అంతే వేగంగా సంక్రాంతి లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను కోరారు. అక్టోబర్ 14 నుంచి 20 వరకు వారం పాటు నిర్వహించే పల్లె పండుగ వారోత్సవాలలో చేపట్టే భూమి పూజ, శంకుస్థాపనలలో మంత్రులు, శాసనసభ్యులు, సర్పంచుల, స్థానిక ప్రజాప్రతినిధులు అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. ఈ వారోత్సవాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.చేపట్టే పనుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని సూచించారు. గ్రామాల్లో మరింత పారదర్శకత, ప్రజల్లో జవాబుదారీతనం పెంచడానికి ఒక పండుగ వాతావరణంలో ఈ వారోత్సవాలను నిర్వహించి విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమాల్లో సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, లైన్ డిపార్ట్మెంట్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలన్నారు., నిర్దిష్ట కాలంలో పనులన్నీ పూర్తి చేయడానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.సమావేశంలో పంచాయతీరాజ్, డ్వామా, ఆర్డబ్ల్యూఎస్, డిపిఓ, తదితర అధికారులు పాల్గొన్నారు.




# అధికార వివక్షలో.. జన సైనికులు



**ఏరు దాటాక తెప్ప తగిలేయడం.. అంటే బహుశా ఇదేనేమో ! అధికారం కోసం టీడీపీ, బీజేపీ, జనసేనతో జతకట్టి విజయాన్ని అందుకుంది. ఈ విజయంలో టీడీపీ శ్రేణులు ఏస్థాయిలో కష్టపడ్డారో అంతే స్థాయిలో జనసేన, బీజేపీలకు చెందిన శ్రేణులు అనుబంధ సంఘాలు ఆయా అభ్యర్థులతో కలిసి అడుగులో అడుగు వేసి ప్రచారం చేసి విజయం అందించారు. అయితే వాటన్నింటిని మరిచిన ఈ నియోజకవర్గంలోని టీడీపీ ముఖ్య శ్రేణులు వ్యక్తిగత లాభాపేక్షే లక్ష్యంగా ముందుకు సాగుతూ.. తమ విజయం కోసం శ్రమించిన వారిని వివక్షకు గురి చేస్తున్నారన్న బహిరంగ విమర్శలు వ్యక్తమవుతున్నాయి.**

**బుక్కరాయసముద్రం, అక్టోబర్ 8 మనంన్యూస్ :** జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడుతూ గత సార్వత్రిక ఎన్నికలలో తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పొత్తులో భాగంగా కూటమి తరపున సింగనమల నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పోటీలో నిలువగా వారి గెలుపు కోసం ఒక్క రూపాయి ఆశించకుండా తమ సొంత ఖర్చులతో వీలైనంత మేరకు జనసేన పార్టీ నాయకులు జనసేన పార్టీ శ్రేణులు ఎంతో శ్రమించి గెలుపునకు కీలకమైన జనసేన పార్టీ ఓట్లను చీలనివ్వకుండా ఏకతాటిపైకి తీసుకువచ్చి ఎమ్మెల్యే గెలుపుకు దోహదపడటం జరిగింది. అయితే గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వంలో సింగనమల నియోజకవర్గంలో జనసేన పార్టీ శ్రేణులకు ఏ విధమైన సహకారం అందించకపోగా ఎమ్మెల్యే వర్గం.. ద్విసభ్య కమిటీ వర్గం అంటూ ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుంటూ నామినేటెడ్ పోస్టులైనా స్టోర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యానిమేటర్లు, మధ్యాహ్నం భోజనాలు తదితర వాటిలో జనసేన శ్రేణులకు అసలు అవకాశం కల్పించక పోగా, చులకన భావంతో వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వివక్షకు గురవుతున్న విషయంపైనే తీవ్ర నిరాశతో జనసేన పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో జనసేన పార్టీకి అభ్యున్నతికి సింగనమల నియోజకవర్గంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన పడుతున్నారు. ఇక నుంచి అయినా మార్పు రాకపోతే జనసేన పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లి.. వారి సూచనలు మేరకు సింగనమల నియోజకవర్గంలో జనసేన అభ్యున్నతికి తమవంతుగా కృషి చేస్తామని జనసేన పార్టీ శ్రేణులు వారి సన్నిహితులతో చర్చించుకుంటు న్నట్టు **'మనం'** కు అత్యంత సన్నిహిత వర్గాల ద్వారా అందిన సమాచారం. ఏదేమైనా ముఖ్య నేతకే అనుచర వర్గాల ద్వారా ఫలహారాలు పుష్టిగా అందుతూ ఉండ డం, నిజ కార్యకర్తలకు అందులోనూ జనసేన శ్రేణు లకు ఎలాంటి లబ్ధి చేకూరకుండా వివరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



## కలెక్టర్‌ను కలిసిన నల్లాని రాజేశ్వరి



**అనంతపురం, అక్టోబర్ 8 మనంన్యూస్ :** ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి, కవయిత్రి, సామాజికవేత్త, కేంద్ర ప్రభుత్వ 'రాజ్యమహిళా సమ్మాన్' అవార్డు గ్రహీత, ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నల్లాని రాజేశ్వరి మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌ను కలిశారు. కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తాను రచించిన వ్యాసాల సంపుటి 'సాధికారత', స్వీయ కవితాసంపుటి 'బంగారుతల్లి' పుస్తకాలను కలెక్టర్‌కు బహుకరించారు. బాలల హక్కుల పరిరక్షణ, బాలికావిద్య, మహిళా సాధికారత కోసం తాను చేస్తున్న కార్యక్రమాలను నల్లాని వివరించారు. గతంలో తాను జిల్లా బాలల సంక్షేమ సమితి (సిడబ్ల్యుసి) ఛైర్‌పర్సన్‌గా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు, అనాథ పిల్లల సంరక్షణ, వీధిబాలల సంక్షేమానికి చేసిన కృషిని ప్రత్యేకంగా నివేదించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యాహక్కు చట్టం పటిష్ట అమలు కోసం అప్పటి ప్రభుత్వం రాష్ట్ర సలహా మండలి సభ్యురాలిగా తనను నియమించిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నల్లాని సేవలను ప్రశంసించారు. నల్లాని వెంట ఎన్‌ఆర్‌ఐ ఫౌండేషన్ సీఈఓ గుత్తా హరిసర్వోత్తమ నాయుడు ఉన్నారు.

## ఆర్‌ఈఎఫ్ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులుగా డా.సోముశేఖర్



**అనంతపురం, అక్టోబర్8 మనంన్యూస్ :** రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్‌ఈఎఫ్) కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులుగా బీఆర్ అంబేద్కర్ ఇనిస్టిట్యూట్ బెంగళూరు ప్రొఫెసర్ డాక్టర్ హెచ్‌ఎం సోముశేఖర్ నియమిస్తూ.. మంగళవారం ఆర్‌ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్.రామచంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. ప్రొఫెసర్ సోముశేఖర్ పేద విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇస్తూ.. స్కాలర్ షిప్స్, కనక ఇంజనీరింగ్ సొసైటీ ఫౌండర్ సెక్రటరీగా కర్ణాటకలో పేద ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారన్నారు. అనంతరం డాక్టర్ సోముశేఖర్ మాట్లాడుతూ.. ఆర్‌ఈఎఫ్‌లో అంబేద్కర్, పూలే సిద్ధాంతాలు నచ్చి ఆర్‌ఈఎఫ్‌ను బలోపేతం చేయడానికి తనవంతు బాధ్యతగా పని చేస్తానని పేర్కొన్నారు. అలాగే తన నియామకానికి కృషి చేసిన డాక్టర్ ఎండీ నాగభూషణంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే సునీతమ్మను కలిసిన అధికారులు



**అనంతపురం, అక్టోబర్ 8 మనంన్యూస్ :** సాధారణ బదిలీల్లో భాగంగా అనంతపురం జిల్లా డ్వామా పీడీ సలీం బాషా, జెడ్పీ సీఈఓ వెంకట సుబ్బయ్య, రాప్తాడు గృహ నిర్మాణ శాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖలలో బాధ్యతలు తీసుకున్న నియోజకవర్గ, మండలస్థాయి ప్రభుత్వ అధికారులు మంగళవారం అనంతపురంలోని నివాసంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను మర్యాద పూర్వకంగా కలిశారు.

## కన్యకాపరమేశ్వరిని దర్శించుకున్న సునీతమ్మ



**అనంతపురం, అక్టోబర్ 8 మనంన్యూస్ :** నగరంలోని పాతవూరులో గల జగజ్జీవని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో దివ్య అలంకరణతో భక్తులకు దర్శనం ఇవ్వగా.. దేవస్థానం కమిటీ ఆహ్వానం మేరకు శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా మంగళవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పాతవూరు అమ్మశాలలోని అమ్మవారిని దర్శించుకున్నారు.

## అన్ని వర్గాల చూపు.. బీజేపీ వైపు



**అనంతపురం, అక్టోబర్ 8 మనంన్యూస్ :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వం తీసుకోండి.. దేశ అభివృద్ధిలో భాగస్వాములు కండి.. అనే నినాదంతో ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం శింగనమల నియోజకవర్గంలో 5వ రోజు ఊపందుకుంది. మంగళవారం నార్పల మండలం నాయనపల్లి క్రాస్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శింగనమల నియోజకవర్గ బీజేపీ సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జ్ గంగా రాజేష్ అధ్యక్షత వహించగా.. ముఖ్యఅతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిరంజీవిరెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు జింకా సుధారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ఒక్క భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ఎంతో క్రమశిక్షణ ఉన్న పార్టీ అని, భారత దేశ చరిత్రలో ఏ పార్టీకి లేనివిధంగా బిజెపికి ప్రజల ఆదరాభిమానాలు ఉన్నాయన్నారు. భారతీయ జనతా పార్టీలో దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీపై సానుభూతి రోజురోజుకు పెరుగుతోందని, భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న బిజెపి ప్రభుత్వం పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు సభ్యత్వ నమోదు చేయించుకోవడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## 6వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు

### ముఖ్యఅతిథిగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం, అక్టోబర్ 8 మనంన్యూస్ :** స్థానిక సుభాష్ రోడ్డులో గల శ్రీకృష్ణదేవరాయ భవన్ ప్రాంగణంలో దేవీ నవరాత్రుల మహోత్సవంలో భాగంగా 6వ రోజు మంగళవారం శ్రీమహాలక్ష్మి దేవి రూపంలో అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అమ్మవారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవి నవరాత్రి ఉత్సవాలను అర్బన్ బ్యాంక్ నిర్వహించడం అభినందనీయమన్నారు. అందులో భాగంగా తనకు అమ్మవారి దర్శన భాగ్యం కలిగించినందుకు అనంతపురం అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులకు, సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. వందేళ్ల



చరిత్ర గల ఈ అర్బన్ బ్యాంక్ సేవలు అనంత నగర ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని, బ్యాంకింగ్ రంగంలో అనంతలోనే అగ్రస్థానం సంపాదించుకోవాలని చైర్మన్ జెఎల్ మురళీధర్ నేతృత్వంలో బ్యాంక్ అభివృద్ధి చాలా వేగంగా పుంజుకున్నదని, ఆయన గత పాలకవర్గంలో ఆయన చేసిన పరిపాలన ఆయనని రెండవసారి చైర్మన్ కావడానికి దోహదపడిందన్నారు. అర్బన్ బ్యాంక్ ఖాతా దారులు, డిపాజిట్‌దారులు, బ్యాంక్ శ్రేయోభిలాషులకు పేరుపేరునా అమ్మవారి దయా కరుణ కృపా కటాక్షలతో బ్యాంక్ మరింత అభివృద్ధి పథంలో వెళ్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

కార్యక్రమానికి చైర్మన్ జేఎల్ మురళీధర్ అధ్యక్షత వహించగా, దేవి శరన్నవరాత్రి మహోత్స వేడుకలు సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు, కూచిపూడి నృత్యాలు ఎంతగానో భక్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోల్డ్ బాషా, వడ్డే వెంకటాద్రి, పాలకవర్గ సభ్యులు రోళ్ల భాస్కర్, మాగిశెట్టి చంద్రశేఖర్, కృష్ణకుమార్, బావిగడ్డి రమణయ్య, సుంకర రమేష్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్కా బీటర్లను అరెస్ట్ చేసిన పోలీసులు



**గుత్తి ,అక్టోబర్ 8 ,మనంన్యూస్ :** గుత్తి పట్టణంలో మట్కా జోరుగా కొన సాగు తున్నడంతో మట్కా నిర్మలనకు సిఐ వెంకటేశ్వర్లు పోలీసుల ఆధ్వర్యంలో ఉక్కు పాదం మోపుతున్నారు మంగళవారం వరుసగా నాలుగవ రోజు మట్కానిర్వాకుల స్థావురాలపై దాడుల్లో భాగంగా గుత్తి పట్టణంలోని ఫుట్బాల్ గ్రౌండ్ నందు మట్కా నిర్వహిస్తున్న హరిజనవాడకి చెందిన నాగధాని పురుషోత్తం, నాగధాని శివ, తపిల రఘు, కొమ్ము ధనమయ్య, బెస్త వెంకట రాముడు అను వారిని అరెస్టు చేసి 43,250 రూపాయలను మట్కా చీటీలను, ఐదు పెన్నులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగినది గుత్తి పట్టణంలోఎవరైనా ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలియజేశాడు.

## హేమావతిలో పొలంపిలుస్తోంది

పంట పొలాలు పరిశీలన సస్యరక్షణ పట్ల అవగాహన - ఎఓ మంజునాథ్



**అమరాపురం, అక్టోబర్ 08,మనంన్యూస్:** అమరాపురం మండలం, హేమావతి రైతు సేవా కేంద్రం 1,2, పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలను నిర్వహించినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో భాగంగా వ్యవసాయ అనుబంధ అధికారులు, సిబ్బందితో కలసి రైతులతో మమేకమై పంట పొలాలను సందర్శిస్తూ సస్య రక్షణపట్ల రైతన్నలకు సూచనలు, సలహాలునిస్తూ అవగాహన కల్పించడం జరిగింద న్నారు. అనంతరం వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సబ్బంది పాల్గొని వారి, వారి శాఖలయందు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకా లను రైతులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఓ మంజు నాథ్, పట్టుపరిశ్రమ శాఖ అధికారి వేణుగోపాల్ నాయక్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రైతు సేవా కేంద్రాల అధికారులు శైలజ, తేజ, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి,మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, ఎంపీటీసీ ఓంకార్ స్వామి తదితరులు రైతులు పాల్గొన్నారు.



## మహిళ అనుమానాస్పద మృతి



**అమడుగురు అక్టోబర్ 8 మనంన్యూస్ :** మండలం పరిధిలోని మహమ్మ దాబాద్ గ్రామ సమీపంలోని సుబ్బయ్య నారవ వద్ద వున్న మామిడి తోట వున్న గదిలో మహిళ అనుమానాస్పదంగా మృతి చెందింది. పోలీసుల బంధువులు తెలిపిన వివరాల మేరకు విజయవాడ ఏఎస్ఐగా పని చేస్తున్న కృష్ణమూర్తికి చెందిన మామిడి తోటలో పెనుగొండ పట్టణానికి చెందిన మృతురాలు రామలక్ష్మమ్మగత ఏడాదిగా మామిడితోటకు కాపలాగా పని చేస్తుంది. అయితే మంగళవారం మృతురాలు రామలక్ష్మమ్మను చూసేందుకు కుమారుడు తోట వద్దకు రాగా రామలక్ష్మమ్మ ఒంటిపై రక్తపు గాయాలతో మామిడి తోటలో ఉన్న గదిలో విగతజీవిగా పడి ఉండడం చూసి మృతురాలు కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం తెలుసుకున్న కదిరిడి.ఎస్.పి,శివనారాయణఆధ్వర్యంలోఆమడగూరు ఎస్ఐ వెంకటనారా యణ, సిబ్బందిఘటనాస్థలానికిచేరుకొనిఘటనపై ఆరా తీశారు. మృతిచెందిన గది ఆవరణాన్ని, మృతదేహంపై రక్తపు మరకలను పరిశీలించి మహిళా మృతి గల కారణాలను పోలీసులు పలు కోణాలలో దర్యాప్తు చేపట్టారు.

## గ్రామ సింహాలా..కావు క్రూర మృగాలా

జేకేపల్లిలో బాలిక గొంతు కొరికి గాయపరిచిన వీధి కుక్కలు

**ఆమడగూరు, అక్టోబర్ 8 మనంన్యూస్ :** అడవి మృగాలను తలపించేలా గ్రామ సింహాలు జనాలపై విరుచుకుపడుతూ రోజు రోజుకు ఎవరినో ఒకరిని గాయపరుస్తున్నాయి.తాజాగామండలంలోని జవుకులకొత్తపల్లిలో మంగళవా రం చోటు చేసుకుంది. మండలంలోని జవుకులకొత్తపల్లికి గ్రామానికి చెం దిన 8వ తరగతి చదువుతున్న బాలిక శ్రీనిధిరాయ్ తన ఇంటి ఆవరణలో నిల బడి వుండగా కుక్కలు బాలికపై దాడి చేసి గాయపరిచాయి. బాధిత బాలిక శ్రీనిధిరాయ్ తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు తమ కుమార్తె ఇంటి ఆరుబయట వుండగా కుక్కలు ఒక్కసారిగా వచ్చి గాయపరిచా యన్నారు. బాలిక తల్లిదండ్రులు, చుట్టు ప్రక్కల వారు అప్రమత్తమై కుక్కలను నుండి బాలికనుకాపాడినట్లువారుతెలిపారు.బాలికముఖంపై,గొంతు వద్ద గాయాలతో ప్రాణాలతో బయట పడిందన్నారు. సంబంధిత అధికారులు కుక్కలను గ్రామాల్లో లేకుండా అదుపు చేసే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## శ్రీగిరి శక్తిపీఠంలో కుంకుమ అలంకరణలో లలితా పరమేశ్వరిగా మహేశ్వరి దేవి



**పెనుకొండ అక్టోబర్ 8 మనంన్యూస్ :** మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో వెలసిన శ్రీగిరి మహేశ్వరి శక్తిపీఠంలో మంగ ళవారం కుంకుమ అలంకరణలో లలితా పరమేశ్వరిగా మహేశ్వరి దేవిని అలంకరించిఅనేక పూజా కార్యక్రమా లు గణపతి పూజ, సరస్వతి పూజ, కాత్యాయినిదేవి కలశారాధన, పుష్పాల ంకరణ ,చండీ హెూమం, అమ్మవారి ఉయ్యాల సేవ, మహా మంగళహారతి, తీర్థప్రసాద ,వినియోగములు నిర్వహించామని శ్రీగిరి మహేశ్వరి శక్తి పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ దేవేంద్ర స్వామి, తెలిపారు.

## లక్ష్మీదేవి రూపంలో దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారు

ఘనంగా దసరా నవరాత్రుల ఉత్సవాలు



**ఆమడుగూరు అక్టోబర్ 8 మనంన్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆరో రోజు మంగ ళవారం లక్ష్మీదేవి రూపంలో భక్తులకు దర్శ నమిచ్చారు. దసరా నవరాత్రి ఉత్సవాలు ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తమ రెడ్డి , ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఎంతో భక్తి శ్రద్ధలతో దసరా నవరాత్రి ఉత్స వాలు అత్యంత వైభవంగా నిర్వహిం చారు.భక్తులకు కొంగు బంగారమై విరా జుల్లె శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలతో పాటు, దీపారాధన గావించి భక్తులకు శ్రీ చౌడేశ్వరి అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డీఈఓ వరలక్ష్మి అవినీతిపై వెంటనే విచారణ జరపాలి

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యల్లన్న

ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధ్యక్షుడు రామాంజనేయులు నగేష్



**అనంతపురం,అక్టోబర్ 8 మనంన్యూస్ :** కంచే చేను మేసినట్లు విద్యాశాఖ ఆస్తులకు, నిధులకు, విద్యార్థులకు రక్షణ కల్పించాల్సిన డీఈఓనే అవినీతి పరులతో చేతులు కలిపి అవినీతి సొమ్ములో అతి పెద్ద వాటా కొట్టేయడం దారుణమని, డీఈఓ వరలక్ష్మీ అవినీతిపై వెంటనే విచారణ జరిపించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యల్లన్న, ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధ్యక్షుడు రామాంజనేయులు నగేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీఈఓ వరలక్ష్మీ జిల్లాకు వచ్చినప్పటి నుంచి రూల్స్ రూల్స్ అంటూ ఉపాధ్యాయులను, ప్రైవేట్ స్కూలు వారిని, డీఈఓకార్యాలయం,ఎస్ఎస్ఏ సిబ్బందిని వేధిస్తూ.. వస్తోందని ఆరోపించారు. నెలన్నర రోజుల నుండి ఆధారాలతో సహా పత్రికలు కోడ్కె కూస్తున్నప్పటికీ, విద్యార్థి,ప్రజాసంఘాలునెత్తినోరు మొత్తుకుంటున్నా.. తేలు కుట్టిన దొంగలాగా డీఈఓ విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. రూ.30 లక్షల అవినీతికి పాల్పడిన సొమ్ము ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థుల నుంచి వసూలు చేసిందన్నారు. ఆ సొమ్మును అంత నిస్సిగ్గుగా మేసేసిన డీసీఈబీఅధికారులు,జిల్లావిద్యాశాఖపరీక్షలువిభాగంఅధికారి, అందులోపెద్ద వాటపొందినడీఈవోదాగుడుమూతలుఆడుతుంటే ఉన్నతాధికా రులు చోద్యం చూస్తున్నారన్నారు. తిన్న సొమ్ము కక్కించడంలో విఫలమవు తున్నారు. రెండు మూడు రోజుల్లో దోషులను తేల్చి చర్యలు తీసుకుని విద్యార్థుల సొమ్మును రికవరీ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం

**గోరంట్ల అక్టోబర్ 8 మనంన్యూస్ :** పాలసముద్రం గ్రామపంచాయతీలో మండల వ్యవసాయ అధికారి ముని కృష్ణ ఆధ్వర్యంలో రైతులకు పొలాలు, పంటలు ఏవిధంగా వేసుకోవాలి,ఏ సమయంలో ఏఏ పంటలువేసుకోవాలి, పంటలకు ఏమేమి మందులు వాడాలి అని రైతులకు వ్యవసాయ అధికారి మునికృష్ణ తెలిపారు. అదే విధంగా అన్నిరకాల మందులును ప్రభుత్వం సబ్సిడీ మీద అందిస్తున్నదని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం తదనంతరం పంచాయతీ పరిధిలోనిరాగి మేకుల పల్లి లో నరసింహులు పొలం లో పంట కోతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ గంగప్ప,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బోయ సాధికారిక కమిటీ సభ్యులు బెల్లాల చెర్వు చంద్ర, క్లస్టర్ ఇన్చార్జి బి.ఏ.మనో హర్,కె.మూర్తి,కెజయచంద్రరెడ్డి,,మల్లి, పుర్రోళ్ళ ఆదినారాయణ,కాటే పల్లి అంజి,బాలరాజు,శ్రీరాములు ( ఏఈఓ ) మల్లి కార్జున, సచివాలయ అగ్రి కల్చర్ అధికారి రామే నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు



## ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ నాణ్యమైన సేవలు అందించండి

- ఎంపిడిఓ రామారావు



**అమరాపురం, అక్టోబర్ 08,మనంన్యూస్:** ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ నాణ్యమైన సేవలను అందించాల్సిందిగా కొత్తగా బాధ్యతలను చేపట్టిన ఎంపిడిఓ రామారావు తెలిపారు. బాధ్యతలను స్వీకరించిన ఆయనను మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో ఎఓ ఆరాధ్య, ఇఓఆర్డి నాగముని, కార్యాలయం సిబ్బంది, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీపథకం అసిస్టెంట్ ఇంజనీర్ జగదీశ్, ఏపీఓ జగదీష్, టి ఎ, ఎఫ్ఎ, తదితరులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందేలా, తమ పనులు నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, బాధితుల విన్నపాలను ఆలకించి వారి సమస్యలు పరిష్కరానికి తమ వంతు బాధ్యతగా పాటుపడాల్సిందిగా వారికి ఆయన పలు సూచనలు, సలహాలునిచ్చారు, అదే విదంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంత%శీ% చేసే దిశగా కృషి చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ, ఉపాధిహామీ పథకం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులను కలిసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం అక్టోబర్ 8 మనంన్యూస్ :** బీటీపీ కాలువ పనులపై చర్చించిన ఎమ్మెల్యే. అమిలినేని సురేంద్రబాబు కాల్వ శ్రీనివాసులు కళ్యాణదుర్గం నియోజకవర్గం రైతులకు వరప్రధాయినిగా ఉన్న బీటీపీ కాలువ ప్రాజెక్టు పనులపై చర్చించేందుకు రాయదుర్గం వెళ్లి అక్కడ ఎమ్మెల్యే.కాల్వ శ్రీనివాసులను కళ్యాణదుర్గం ఎమ్మెల్యేఅమిలినేని సురేంద్ర బాబు మర్యాద పూర్వకంగా కలిసి చర్చించారు అనంతరం త్వరలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుని కలిసి కాల్వ పనులు త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు అని ఎమ్మెల్యే సురేంద్రబాబు కాల్వ శ్రీనివాస్ తెలిపారు



# సీపీడబ్ల్యూఎస్ పథకాలతో జల్ జీవన్ మిషన్‌ను అనుసంధానించండి

### ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపండి - కేంద్ర జల వనరుల శాఖ మంత్రిని కోరిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనంతపురం అక్టోబర్ 08 మనం న్యూస్ ప్రతినిధి :** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సీడబ్ల్యూఎస్ తాగునీటి పథకాలతో జల జీవన్ మిషన్ ను అనుసంధానించి తాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించాలని కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీ.ఆర్.పాటిల్ ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం సత్యకుమార్ తాగునీటి సమస్య పరిష్కారం కోసం కేంద్ర జల వనరుల శాఖ మంత్రి కార్యాలయంలో మంత్రిని కలసి జల జీవన్ మిషన్ అనుసంధానం గురించి చర్చించారు. కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో అతి తక్కువ వర్షపాతం నమోదవుతోందని, భూగర్భ జలాల్లో సైతం ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉండటం వల్ల తాగడానికి వీలు లేకుండా ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలోని పెన్న అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ తదితర రిజర్వాయర్ల



నుంచి శ్రీ సత్యసాయి సమగ్ర రక్షిత మంచినీటి పథకాల ద్వారా నీరు అందుతోందన్నారు.శ్రీ సత్య సాయి నీటి సరఫరా బోర్డు పరిధిలోని 19 పథకాల ద్వారా జిల్లాలో తాగునీటి సరఫరా జరుగుతోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జల్ జీవన్ మిషన్ ద్వారా దేశంలోని ప్రతి ఇంటికి కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారన్నారు.ఈ పథకాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లాలని సిపిడబ్ల్యూఎస్ స్కీమ్‌లతో అనుసంధానిస్తే ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సి.పి. డబ్ల్యూ.ఎస్ పథకాల అమలు, అధిక ఆపరేటింగ్, మెయింటెనెన్స్ ఖర్చుల కారణంగా ఇబ్బందుల్లో కూరుకుపోయిందన్నారు. ఆపరేటింగ్, మెయిం టెనెన్స్ ఖర్చుల కోసం 15వ ఫైనాన్స్ కమిషన్ కేటాయింపులు సరిపోవడం లేదన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అనంతపురం, శ్రీసత్యసాయిజిల్లాలకుతాగునీటి సరఫరా నిర్వహణ అధ్వానంగా మారిందన్నారు. ఎండింగ్ లో ఉన్న విద్యుత్ బిల్లులు, వేతనాలను క్లియర్ చేయడానికి, సిపిడబ్ల్యూఎస్ స్కీమ్‌ల ఆపరేటింగ్, మెయింటెనెన్స్ ఛార్జీల కోసం ఏటా రూ.120 కోట్ల చొప్పున రూ.356 కోట్ల అదనపు నిధులు అవసరమనిజిల్లా అధికారులు అంచనా వేశార న్నారు. కావున ఈ పథకాలను జల జీవన్ మిషన్ పథకంతో అనుసంధానించితాగునీటి సమస్యలను పరిష్కరించాల్సిందిగా సత్య కుమార్ కేంద్ర మంత్రిని కోరారు.

# అన్ని కోపరేటివ్ సొసైటీల్లో ఎరువుల అమ్మకాలు జరిగేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, అక్టోబర్ 08 మనం ప్రతినిధి :** జిల్లాలోని అన్ని కోపరేటివ్ సొసైటీల్లో ఎరువుల అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కోపరేటివ్ అభివృద్ధి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34 కోపరేటివ్ సొసైటీలు ఉండగా 11 సొసైటీలలో ఎరువుల అమ్మకాలు జరుగుతున్నాయన్నారు.మిగిలిన 23 సొసైటీలలో వచ్చే 30 రోజుల్లోగా ఎరువుల వ్యాపారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్స్ గోడౌన్ లకు సంబంధించి మంజూరైన వాటిలో 52 భవనాలు ఇప్పటికే పూర్తి కాగా మరో 50 గోడౌన్ ల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయన్నారు. పూర్తయిన గోడౌన్లను నెల రోజుల్లోపు సంబంధిత అధికారులకు అప్పగించాలన్నారు. కోపరేటివ్ సొసైటీలలో రుణాలు తీసుకున్నరైతులడేటాకు సంబంధించి కంప్యూటరైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రతిరోజు పురోగతి ఉండాలని, ఇందుకు సంబంధించిన రోజువారి నివేదికలు అందించాలన్నారు. ఆయా సొసైటీలలో సిబ్బంది ఖాళీలు భర్తీ జరిగేలా చూడాలన్నారు. కేటాయించిన లక్ష్యం ప్రకారం సొసైటీలు పనిచేసేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.సమావేశంలో డిసిఓ అరుణకుమారి, డీపీఓ ప్రభాకర్ రావు, డిసిసిబి సీఈవో సురేఖారాణి, ఫిషరీస్ డిడి శ్రీనివాస నాయక్, డిపిడిఎం తేజస్విని, వ్యవసాయ శాఖ ఏడి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# కందిపంట సాగుపై రైతులకు అవగాహన

### - వ్యవసాయ అధికారి మునికృష్ణ

**గోరంట్ల అక్టోబర్ 8 మనంన్యూస్ :** గోరంట్ల మండలపరిధిలోని పాల సముద్రం గ్రామ పంచాయతీ లో వ్యవసాయ శాఖ కంది పంట మీద రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కంది పంట సాగు విధానాన్ని సస్యారక్షణ గురించి వ్యవసాయ అధికారి మునికృష్ణ వివరిస్తూ....కంది పంట అన్ని రకాలైన నేలలకు అనువైన పంటఅని,ఈ పంటను బీడు భూములలో కూడా దిగుబడి తియ్యవచ్చునని,విత్తనానికి ముందు నేల వదులుగా అయ్యేలాగా 2-3 సార్లు దమ్ము చేసుకోవాలని,చివరి దుక్కికి ముందు ఎకరానికి 2-4 టన్నుల పశువుల ఎరువు, 8 కిలోల నత్రజని (యూరియ), 20 కిలోల భాస్వరం వేసుకొని చివరి దమ్ము చేసి విత్తనానికి సిద్ధం చేసుకోవాలని,విత్తుకునే విధానం విషయాన్నికొస్తే....ఎకరానికి 2 కిలోల విత్తనం అవసరం పడుతుందని,విత్తేముందు విత్తన శుద్ధి కోసం ఒక్క 1కిలో విత్తనానికి 5 మీలీ ఇమిడాక్లోప్రిడ్ ఎఫ్.ఎస్ లేదా 3 గ్రా" థైరం లేదా 3 గ్రా" కార్బండిజంతో విత్తన శుద్ధి చేసుకోవాలని,పాటించవలసిన దూరాలు మొక్కల



మధ్య దూరం 20-25 సెంటి మీటర్లు, సాలుల మధ్య దూరం 90-120 సెంటి మీటర్ల దూరాలు పాటిస్తూ విత్తనాలను విత్తుకోవాలని,మొక్కలు ఎక్కువ ఎత్తుగా పెరిగితే మొక్క యొక్క చివర్లను 30 సెంటి మీటర్లు (1అడుగు) పొడవు వరకు చివర్లను కత్తిరించివేయ్యాలని ఈ విధానాన్ని రైతులు అవలంభించి నట్లయితే దిగుబడి కూడా ఆశించినంతగా వస్తుందని వ్యవసాయ అధికారి మునికృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమానికి ఉద్యానవన శాఖ అధికారి, పట్టుపరిశ్రమ అధికారులు ఆర్‌బికే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# వర్షానికి దెబ్బ తిన్న పంటలు పరిశీలన



**బొమ్మనహాల్ అక్టోబర్ 8 మనంన్యూస్ :** మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి దెబ్బ తిన్న పంటలను పర్యటించి పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణం గా దెబ్బ తిన్న వరి, మొక్కజొన్న, పత్తి, జొన్న, రైతులు సాగు చేసిన తదితర పంటల ప్రాథమిక అంచనా వేయడానికే నేడు పర్యటించినట్టు జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. మండలం లోని ఉద్దేహాల్, బొమ్మనహాల్, సిద్దాపురం గ్రామాల్లోకి పర్యటించి రైతులతో 19-19-19, లేదా పోటాషియం నైట్రేట్ లీటర్ నీటికి 5 గ్రాముల చొప్పున పిచికారి చేసుకోవాలని రైతులకు ముఖా ముఖి గా పలు అంశాలపై చర్చించి పిచికారి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వారికీ వెల్లడించారు. అలాగే సిద్దాపురంలో జొన్న పంటను సాగు చేసిన రైతుకు ప్రత్యామ్నాయంగా జోన్నా, సనగ విత్తనాలు, సబ్సిడీపై సరఫరా చేస్తామని తెలిపారు. ఖరీఫ్ 2024 పంట నమోదు అర్హులైన ప్రతి రైతు ఈ కేవైసీ చేసుకోవాలని కోరారు. రేపు ఆఖరి రోజు కాబట్టి అర్హులైన ఇప్పటికే ఈకే వై సి చేసుకొని రైతులు చేసుకోవాలన్నారు. ఈ కే వై సి చేసుకొని రైతులు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాదనితెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ లక్ష్మీ నాయక్, మండల వ్యవసాయ అధికారి సాయికుమార్, ఏఈఓ, రైతు సేవ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎంత మంది మారిన...పామిడికి తీరని ట్రాఫిక్ కష్టాలు ఇంకెన్నాళ్ళు?

### తోపుడు బండ్ల .ద్విచక్ర వాహనాల పార్కింగ్ స్టలంలా కనపడుతున్న పోలిస్ స్టేషన్ ముంధరే?



**పామిడి అక్టోబర్ 07 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని బిబిసి మైన్ రోడ్ పై ఎక్కడచూసిన ఇరుపక్కలా తోపుడు బండ్లు టీ దుకాణాలు తినుబండారాలబండ్లు ఇలాఎన్నెన్నో ఇక ఎక్కడో ఎందుకు పామిడి పోలిసు స్టేషన్ ముందేఅటుఇటూచొప్పులదుకాణాలుసైకిల్‌షాపులు ఇంకా వేరే వేరేబండ్ల కన్నిటీకిఅదేదోపోలీసులు వారు అద్దె వసూలు చేస్తున్నట్టు దౌర్జన్యంగా వ్యాపారాలు చేసుకుంటున్నా పట్టి పట్టనట్టు పోలీసులు వ్యవహరిస్తున్నారు ముఖ్యకూడలిలోకనీసంఒక్కపోలిసుసిబ్బందికుదలేకుండానేఇష్టంవచ్చినట్టు వ్యవహరిస్తు న్నారు.ఇప్పటికైనప్రజలకుప్రయాణికులకుట్రాఫిక్ఇబ్బందికలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు నాయకులు స్థానిక సంఘాల నాయకులు కోరుతున్నారు.



# ఎంపీని కలిసిన సాధార గౌడ నాయకులు

**పెనుకొండ అక్టోబర్ 8 మనంన్యూస్ :** స్థానిక పట్టణం హిందూపురం పార్లమెంటు సభ్యుల కార్యాలయంలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్ధసారథిని సత్యసాయి జిల్లా సాదర గౌడ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం సాదర గౌడ కులస్థులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బిసిలగా,కేంద్రప్రభుత్వంఒబిసిలగాగుర్తించాలని బి కే పార్ధసారథికి తెలుపగా సానుకూలంగా స్పందించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సాదర గౌడ కులస్థులను ఒబిసిలో చేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం



**బెలుగుప్ప అక్టోబర్ 8 మనంన్యూస్ :** బెలుగుప్ప పీహెచ్సీలో జరిగిన ఆశా కార్యక్రమంలో మలేరియా అధికారులుపాల్గొని మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త గ్రామంలోని ప్రతి ఇంటిని కచ్చితంగా సందర్శించి డ్రై డే ఫ్రైడే కార్యక్రమం అమలు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అలాగే ప్రతి ఆశా కార్యకర్త ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా చూసుకోవాలని, ప్రజలు కనీసం వారానికి ఒకసారి అయినా తమ ఇండ్లలోని నీరు నిల్వ ఉన్న తొట్టెలను డ్రమ్ములను కడిగి అరబెట్టి కనీసం ఒక గంట ఎండిన తర్వాత నీటిని నింపుకునే విధంగా వారికి తెలపాలని, దోమల ద్వారా వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధుల గురించి ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక, ఎంపీహెచ్వో విజయ్ కుమార్ మలేరియా సబానేట్ ఆఫీసర్ తిరుపాలయ్య, సూపర్వైజర్ వెంకట రమణ, వసంత, ఎం ఎల్ హెచ్ పి ఎస్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కణేకల్ -1 గ్రామ రెవెన్యూ అధికారిగా కరణం పవన్ కుమార్ బాధ్యతలు



**కనేకల్ అక్టోబర్ 8 మనంన్యూస్ :** కణేకల్ -1 గ్రామ రెవెన్యూ అధికారిగా కరణం పవన్ కుమార్ భాధ్యత లు చేపట్టారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ ఫణి కుమార్ నేతృత్వంలో బాధ్యతలు చేపట్టినట్టు వీఆర్వో కె.పవన్ కుమార్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు కనేకల్ -1 గ్రామ రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టడం చాలా ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. విధులలో భాగంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల శ్రేయస్సు కొరకు నా వృత్తిపరంగా మెరుగైన సేవలు అందించేందుకు నా వంతు సాయి శక్తుల కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఇందుకు గ్రామ రైతులు, ప్రజలు విధుల లో సహకారం అందించాలని ఆయన కోరారు.

## రాజేశ్వరిదేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు



**తనకల్లు, అక్టోబర్ 08 (మనంన్యూస్):** దసరా శరణ్ణవరాత్రులలో బాంగంగా మండల కేంద్రంలోని స్థానిక కన్యకాపరమేశ్వరి అమ్మవారు 6వ రోజు మంగళవారం రాజేశ్వరీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకంగా అమ్మవారికి ఈరోజు ముత్యాలతో అలకరించడం జరిగింది అని ఆలయ ధర్మకర్తలు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, బక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో పొలం పిలుస్తోంది

### పంటలు పరిశీలన సస్యరక్షణ పట్ల అవగాహన - ఎఓ వీరనరేష్



**మడకశిర, అక్టోబర్ 08,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండ, దేవర హట్టి రైతు సేవా కేంద్రాల పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యకమలను నిర్వహించినట్లు మండల వ్యవసాయశాఖ అధికారి వీరనరేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో భాగంగా ప్రతి వారం మంగళ, బుధవారం రెండు రోజులు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది హాజరై వారివారి శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రైతులకు వివరించడం జరిగిందన్నారు. అనంతరం కంది పంటను పరిశీలించి రోగ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలుపట్లపలుసూచనలు,సలహాలునివ్వడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతు సేవా కేంద్రాల అధికారులు, రైతులు, అధికార పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.



**కళ్యాణదుర్గం అక్టోబర్ 8 మనంన్యూస్ :** అనంతపురం మాజీ పార్లమెంటు సభ్యులు కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య బోయ తిప్పేస్వామి కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన మాజీ వాలంటీర్ గిరి మృతి చెందిన విషయం తెలుసుకున్న అనంతపురం మాజీ పార్లమెంటు సభ్యులు కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య మండల కేంద్రం లోని దళిత కాలనీలో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ నేను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేశారు. మాజీ కోఆప్షన్ నెంబర్ మాజీ ఉప సర్పంచ్ మాబు సాబ్ కుమార్తె గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించాడు. మీ కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## నూతన బస్సుల ప్రారంభోత్సవానికి ఆహ్వానం



**పెనుకొండ అక్టోబర్ 8 మనంన్యూస్ :** పెనుకొండ పట్టణంలోని హిందూపురం పార్లమెంట్ సభ్యుల కార్యాలయంలో మంగళవారం సత్యసాయి జిల్లా ఏపిఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ మధుసూదన్, పెనుకొండ, మడకశిర డిపోల మేనేజర్ రామసుబ్బయ్య హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్ధసారథిని మర్యాదపూర్వకంగా కలిసి 12 -10-2024వ తేదీ పెనుకొండ డిపో నందు నూతన బస్సుల ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు.

## ఎంపీడీఓను సన్మానించిన సిద్దాపురం తండా నాయకులు

**డి.హిరేహల్ అక్టోబర్ 8 మనంన్యూస్ :** మండల కేంద్రం నందు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల డెవలప్మెంట్ అధికారి ఎస్ దాస్ నాయక్ సిద్దాపురం తాండ టిడిపి నాయకులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తాండాలో ఉన్న ప్రైమరీ స్కూల్ పై కప్పు అంధకారంలో ఉందని కొత్త పాఠశాల నిర్మాణం కొరకై కృషి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ నాయక్ ఉపేంద్ర నాయక్ సతీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న రెవెన్యూ కార్యాలయ సిబ్బందికి ఘనంగా వీడ్కోలు



**కణేకల్ అక్టోబర్ 8 మనంన్యూస్ :** కనేకల్ మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో గ్రామ రెవెన్యూ అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నకొంతమందివీఆర్వోలు,రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మంగళవారంబదిలీపైఇతరమండలాలకు వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆ కార్యాలయం నందు తహసిల్దార్ ఫణి కుమార్ నేతృత్వంలో మంగళవారం బదిలీపై వెళ్తున్న వారికి అక్కడి సిబ్బంది ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారికి పూలమాలతో, సాలువాతో సత్కరించారు. కనేకల్ తహసిల్దార్ కార్యాలయం నుండి బదిలీపై వెళ్తున్న వారి వివరాలుఇలారఘురామిరెడ్డి(డిప్యూటీ తహసిల్దార్ ) హెచ్.ఎల్.సి అనంతపురం కు బదిలీ అయ్యారు, రామ్మోహన్ ( మండల సర్వేయర్ ), తాడిపత్రి, గోవిందరెడ్డి( సీనియర్ అసిస్టెంట్), సెట్టూరు, కె. ఎన్.రమేష్(వీఆర్వో)బెలుగుప్ప మండలంకు బదిలీ, దామోదర్ నాయుడు( వీఆర్వో)యాడికి, ప్రభాకర్ ( వీఆర్వో) పెద్దవడుగూరు, రఘునాథ్ ( వీఆర్వో )డి. హీరేహాల్మండలంకు,ప్రదీప్( వీఆర్వో ) బెలుగుప్ప మండలంకు బదిలీ పై ఇతర మండలాలకు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, ట్రెజరీ కార్యాలయ సిబ్బంది చల్లా కిషోర్, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

## ఆ గ్రామంలో అస్తవ్యస్తంగా పడకేసిన పారిశుధ్యం

- దోమలు, విషపురుగులు జాడలు మక్కువ...భయోందలనలో ప్రజలు
- పట్టించుకోని స్థానిక అధికారులు
- మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ లోపం
- ఇప్పటికైనా స్థాయి అధికారులు పర్యవేక్షించాలి
- అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్యాన్ని పార ద్రోలి.. డ్రైనేజీ సౌకర్యంను కల్పించండి

**బొమ్మనహాళ్ అక్టోబర్ 8 మనంన్యూస్:** ఆ గ్రామంలో అస్తవ్యస్తంగా పారిశుధ్యం పడకేసింది. ఒకవైపు వర్షానికి విషపురుగులు జాడలు ఎక్కువయ్యాయి, ఆ గ్రామంలో డ్రైనేజీ సమస్యలు ఎక్కువ ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇళ్ళ ముందు, అలాగే గ్రామంలో పలచోట్ల నెలలు తరబడిన ఒకే చోట మురికి నీరు నిల్వ ఉండడంతో ఆ నీరు నీలిరంగులో మారి దోమలకు నిలయమై, రాత్రి సమయంలో ఆ దోమలు చుట్టుపక్కల నివాసం ఉంటున్న ప్రజలను కుట్టడంతో సీజనల్ వ్యాధిన బారిన పడాల్సి వస్తుందని గ్రామస్తులు వా





పోతున్నారు. ఇందుకు మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లోకమే కారణమని ప్రజలు మండిప డుతున్నారు. స్థానిక అధికారులు చూసి చూడ నట్టు వ్యవహరించడంపై, ఈ డ్రైనేజీ సమస్యలను తీర్చకపోవడానికి గల కారణం ఏమిటని పలు రకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా స్థాయి అధికా రులు క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడ అస్తవ్యస్తంగా పడి ఉన్న పారిశుద్ధాన్ని పారద్రోలి, శాశ్వత పరిష్కారం కొరకు నూతనంగా డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుచున్నారు.

